కర్నూలు | నంద్యాల

వార్త

27 డిసెంబర్ 2025 శనివారం పేజీలు 4


## పేద వారికి పట్టెడు అన్నము పెట్టిన ఘనత.. యన్‌టిఆర్‌ది..!



**నంద్యాల, డిశంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి**

నాటి డిల్లీ వారసత్వ రాజకీయాలు, బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ రంగ ప్రవేశం చేయించిన మహానేత నందమూరితారరామారావుని రాష్ట్ర మంత్రులు బిసి. జనార్ధనరెడ్డి, యన్‌యండి ఫరూక్, నంద్యాల మాజీ యంయల్‌ఎ భూమా బ్రహ్మానందరెడ్డిలు అన్నారు. శుక్రవారము గోస్పాడు మండలంలోని యాల్లూరులో యన్‌టిఆర్ విగ్రహాన్ని అవిస్కరించారు. ముందుగా విగ్రహావిస్కరణకు వస్తున్నమంత్రులకు తెలుగు దేశం నాయకులకు, గ్రామస్తులు బారీగా స్వాగతము పలికారు. అనంతరము మంత్రులతో కలిసి భూమా బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని అవిస్కరించారు. ఈసందర్భముగా యాలూరు మొత్తం పసుపుమయం అయింది. ఈసందర్భముగా మంత్రులు మాట్లాడుతూ ఒక్క యన్‌టిఆర్ కృషి వల్లనే నేడు పేదవారందరూ కూడు గుడ్డకు కలుగకుండా అర్ధికంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. అలాగే నాటి డీల్లీ పాలకులను ఎదిరించి తెలుగు దేశం పార్టిని ఏర్పాటు చేసి ఎందరికో రాజకీయ బిక్ష పెట్టారని చెప్పారు. అలాగే బడుగులు, మహిళలు చట్ట సభలకు వెళ్లాడానికి అవకాశము కల్పించాని మహోన్నత వ్యక్తి యన్‌టిఆర్ అన్నారు.

# నెత్తురోడిన.. కర్నూల్-కడప జాతీయ రహదారి..!

**ఆళ్లగడ్డ మండలంలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం..**
**నల్లగట్ల వద్ద.. జాతీయ రహదారిపై భయానక ఘటన..**
**కారులోనే ఇరుక్కుపోయిన నలుగురి శవాలు**
**మరో ఇద్దరు తీవ్రగాయాలు అసుపత్రికి తరలింపు..**







**నంద్యాల, డిశంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఒక్క నిమిషము పాటు డ్రైవరు కునుకుతీయగా ఏకంగా నలుగురు ప్రాణాలు గాలిలో కలిసి పోయిన సంఘటన నంద్యాల జిల్లా అళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల వద్ద చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్లితే.. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న టొయోటా క్వాలిస్ (ఎపి09హెచ్0667) అదుపు తప్పింది...రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న దిబిళి ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను ఢీకొట్టింది.. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్తున్న సిజిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు.. వేగంతో బస్సును ఢీకొట్టడంతో వేగానికి నుజ్జునుజ్జైన టొయోటా క్వాలిస్.. కారులో మొత్తం 6 మంది ప్రయాణం నలుగురు అక్కడికక్కడే దుర్మరణం మరో ఇద్దరికి పరిస్థితి విషమం.. మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు.. ఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ ప్రమోద్.. సంఘటనపై పరిశీలన చేపట్టిన సీఐ, ఎస్ఐలు.. కారులో ఇరుక్కున్న మృతదేహాలను బయటకు తీసిన పోలీసులు.. 108 అంబులెన్స్ సాయంతో గాయపడిన వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. మృతదేహాలను కూడా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. క్రేన్ సాయంతో ప్రమాద వాహనాలను పక్కకు తొలగింపు...జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం.. భద్రత చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభం...

# ప్రజల ఆరోగ్యానికి.. అత్యంత ప్రాధాన్యత..!

**- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్‌లు**



**నంద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధిః**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇసో_ందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో రూ.5.33 కోట్ల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంత్రి ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా.. బ్రహ్మానందరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో నాబార్డు నిధులు రూ.5.33 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఒక్క నంద్యాల జిల్లాలోనే రూ.150 నుంచి రూ.160 కోట్ల వ్యయంతో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి టెండర్లు పిలువడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందనే భ్రమలో ప్రజలు ఉండవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్యపరికరాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు నిపుణులైన వైద్యులతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని మంత్రులు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆసుపత్రులకు శంకుస్థాపనలుచేసి నిర్మాణాలపై గొప్పలు చెప్పుకున్నప్పటికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సుదపాయాల కల్పనలో విఫలమయ్యారని తెలిపారు. యాళ్లూరు గ్రామంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థలం అందించిన దాతలకు గ్రామస్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాలకు కేంద్రంగా ఉన ్న యాళ్లూరులో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ 5.33 కోట్ల రూపాయల అధునాత వైద్యపరికరాలతో కూడిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా వైద్యాధికారులు కృషిచేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్ లలిత, హెచ్ఎస్‌సి సభ్యులు వెంకటరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా.శ్రీరాంకుమార్‌తో పాటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకం.. అసంపూర్ణం..!

- అసంపూర్తిగా సచివాలయ భవనాలు
- కుంటుపడుతున్న అభివృద్ధి
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం





**హాలహర్వి, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ పాలన అంటూ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. అంతా బాగున్న సచివాలయ వ్యవస ్థను నడిపేందుకు ఏర్పాటైన సచివాలయ భవనాలు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయి. **వివరాల్లోకి వెళితే...**
హాలహర్వి మండలంలో 15 గ్రామ సచివాలయాలను అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలో సచివాలయ భవన నిర్మాణం కోసం అప్పటి వైఎస్సార్సీపీ ఒక్కో సచివాలయ భవన నిర్మాణం కోసం రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసింది. మండలంలోని బాపురం, హాలహర్వి, విరుపాపురం, కామినహాల్, గూళ్యం-1, గూళ్యం-2 సచివాలయాల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఈ సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే మండలంలోని అర్ధగేరి, జె.హొసల్లి, నిట్రవట్టి, బిలేహాల్, బేవినహాల్, చింతకుంట-1, చింతకుంట-2, కొక్కరచేడు గ్రామాల్లో సచివాలయ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. సచివాలయ భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ భవనాలు నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో సచిఆలయ ఉద్యోగులు పాత పంచాయతీ భవనాల్లో విధులు నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. పాత పంచాయతీ భవనాలు ఇరుకు గదులు కావడంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత పంచాయతీ భవనాల్లో తాగునీటి సౌకర్యం తదితర కనీస సౌకర్యాలు లేకపోవడంతో సచివాలయ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచిఆలయ భవనాలకు నిధులు నిలిపివేసింది. దీంతో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా, అసంపూర్ణంగా నిలిచిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జె.హొసల్లి, నిట్రవట్టి, బిలేహాల్, బేవినహాల్ గ్రామ సచివాలయ నిర్మాణాలు అసంపూర్ణంగా ఉండడంతో ఆ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. సిద్ధాపురంలో ఇంతవరకు సచివాలయ నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా కూటమి ప్రబుత్వం స్పందించి అసంపూర్ణంగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం**
**- వరలక్ష్మీ, ఎంపీడీఓ, హాలహర్వి**

మండలంలోని కొన్ని గ్రామాల్లో సచివాలయ భవన నిర్మాణాలు అసంపూర్ణంగా, అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అసంపూర్ణంగా ఉన్న సచివాలయ భవనాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం.

## పదవ తరగతిలో వంద శాతం.. ఉత్తీర్ణత సాధించాలి

**: 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలి**
**: డ్రాప్‌అవుట్‌లపై ప్రత్యేక దృష్టివెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన**





**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా పదవ తరగతి విద్యార్థులు వంద శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని, డ్రాప్‌అవుట్‌లు లేకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో డ్రాప్‌అవుట్‌ల శాతం అధికంగా ఉందని పేర్కొంటూ, వలస వెళ్లిన విద్యార్థులను తిరిగి తీసుకువచ్చి హాస్టళ్లలో చేర్పించి పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎ-బి గ్రేడ్ విద్యార్థులను "షైనింగ్ స్టార్స్"గా, సి-డి గ్రేడ్ విద్యార్థులను "రైజింగ్ స్టార్స్"గా గుర్తించి, సి-డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి మార్కులు మెరుగుపడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బోధన విధానాన్ని పరిశీలిస్తూ, విద్యార్థులకు పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అన్నది గమనించాలని సూచించారు. మార్కులు తక్కువగా వస్తున్న సబ్జెక్టులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చి పునరావృతంగా రాయించేలా చూడాలని ఆదేశించారు. ప్రతిరోజూ 20 మార్కుల స్లిప్ టెస్టులు నిర్వహించి, సగటు శాతం కనీసం 15కి మించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని 14 మండలాలు సగటు శాతంలో..

• వివరాలు 2లో

## కోర్టులో ఉన్న పిటిషనర్ను.. దౌర్జన్యంగా తీసుకెళ్లడం దారుణం..!



**: న్యాయవాదులు నిరసన**

**డోన్ రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
పత్తికొండ కోర్టులో నిన్న కోర్టుబి దగ్గరకు వచ్చి న్యాయవ్యవస్థపై పోలీసుల దాడికి నిరసనగా డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు నేడు విధులను బహిష్కరించారు. చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, పత్తికొండ ఎస్సై విజయ్ కుమార్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పని పేర్కొంటూ బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసనలో డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోర్టులో ఉన్న పిటిషనర్ను పోలీసులు దౌర్జన్యంగా తీసుకెళ్లడం దారుణం న్యాయవాదులు నిరస నపత్తికొండ కోర్టులో నిన్న కోర్టు దగ్గరకు వచ్చి న్యాయవ్యవస్థపై పోలీసుల దాడికి నిరసనగా డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు నేడు విధులను బహిష్కరించారు. చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, పత్తికొండ ఎస్సై విజయ్ కుమార్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పని పేర్కొంటూ బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసనలో డోన్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.50 కోట్లతో మెడికల్ కాలేజీలో.. నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు

**: పూర్వ విద్యార్థుల సహకారంతో కీలక అభివృద్ధి**
**- మంత్రి టి.జి. భరత్**

**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. శుక్రవారం మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో జరిగిన మెడికల్ కాలేజ్-జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న కర్నూలు మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు కాలేజీ రుణం తీర్చే ఉద్దేశంతో



66.66 సెంట్ల స్థలంలో అడ్వాన్స్డ్ లైబ్రరీ, రీసెర్చ్ సెంటర్, జిమ్, ఇండోర్ గేమ్స్, మీటింగ్ హాల్ తదితర సదుపాయాలతో నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. ఏడాది లోపల నిర్మాణం పూర్తి చేసి భవనాన్ని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌కు అప్పగిస్తామని చెప్పారు. ఈ ప్రతిపాదనకు మెడికల్ కాలేజ్ సిబ్బంది ముక్తకంఠంతో ఆమోదం తెలపగా, మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పలు విభాగాల ప్రొఫెసర్లు ఆసుపత్రి అవసరాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రి డ్రైనేజీ సమస్యలు, ఐపిఎం భవనం నిధుల కొరత, మెన్స్ హాస్టల్ గదుల అవసరం, పరికరాల కొరత వంటి అంశాలపై మంత్రి స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన నివేదికను త్వరగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, ఇతర అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ప్రివిలేజ్ కమిటి చైర్మన్,ఎమ్మెల్సీ బిటి నాయుడు.. ఇంటినీ ముట్టడి..!

**: ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జేపీసీ నాయకులు నిరసన..**
**: పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం..**



**ఆదోని క్రైమ్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
ఆదోని జిల్లా కోసం గత రెండు నెలల నుంచి నిరసనలు రిలే దీక్షలు కొనసాగుతున్నప్పటికీ ఎంతటికే ప్రభుత్వం స్పందించకపోవడంతో టీడీపీ ఎమ్మెల్సీ బిటి నాయుడు ఇంటి ముట్టడించిన నాయకులు అనంతరం వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు రఘు రామయ్య, నూర్ అహ్మద్,లలిత, అశోకానంద రెడ్డి, వీరేష్, తిరుమలేష్, మల్లికార్జున మణెమ్మ,, నరేంద్ర యాదవ్, అయ్యాళప్ప, బాలు, ఉదయ్,అఖండ,రమేష్,కృష్ణ మూర్తి గౌడ్ ముట్టడించిన అనంతరం ,ఎమ్మెల్సీ బీటీ నాయుడు స్పందించిన ఎమ్మెల్సీ, ఆదోని వాసిగా జిల్లా ఆకాంక్షను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే జేఏసీ నాయకులతో సీఎం సమావేశం ఏర్పాటు చేయిస్తానని, ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి జిల్లా ఏర్పాటు అవసరమని ఆయన పేర్కొన్నారు



## కృష్ణానదిలో మునిగి .. వ్యక్తి మృతి

**కొత్తపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్తః**



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అల్లూరు సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం తెలిపేరు గ్రామానికి అందాల అబ్బారెడ్డి కుమారుడు అందాల ఆనందరెడ్డి (24) సుమారు రెండు నెలల క్రితం తన తమ్ముడు అందాల రామకృష్ణారెడ్డితో కలిసి నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం వీరభద్ర దుర్గం చీమలతిప్ప సమీపంలో శ్రీను వద్ద కృష్ణానదిలో చేపలు పట్టడానికి అన్నదమ్ములు కూలిపనికి వచ్చారు. ఈనెల 21 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు బోటులో చేపలుపట్టడానికి వెళ్లారు. చేపల వల బోటుకు కట్టినతాడు తెగిపోయిందని అందాల ఆనందరెడ్డి తాడును అందుకునే క్రమంలో ప్రమాదవశాత్తు నదిలోపడిపోయారు. ఆసమయంలో గాలి ఎక్కువగా ఉండడంతో చేపల వలతో తాడుతోపాటు కొట్టుకుపోయి నదిలో మునిగి ఆనంద్‌రెడ్డి మృతిచెందాడు. మృతుని తమ్ముడు అందాల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కొత్తపల్లె హెడ్‌కానిస్టేబుల్ ఆర్ శేషారాంసింగ్ కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

# పార్లమెంటు నిదులతో కార్మికులకు ,ప్రయాణికులకు ఉచిత శుద్దజలము



**నంద్యాల, డిశంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని అర్టిసి బస్టాండులో కార్మికులు, ప్రయానికుల దాహార్తిని తీర్చేందుకు పార్లమెంటె నిదులతో నిర్మించిన ఉచిత మిరల్ వాటరు ప్లాంటును యంపి బైరెడ్డి.శబరి, కలెక్టరు రాజకుమారిలు లాంచనంగా ప్రారంబించారు. యంపి భైరెడ్డిశబరి తన పార్లమెంటు నిదులు రూ 900000లు మంజూరు చేయగగా నంద్యాల అర్టిసి బస్టాండునందు మినరల్ వాటరుప్లాంటును నిర్మించారు. దానిని శుక్రవారము ఉదయం యంపి, కలెక్టరులు ప్రారంబించగా దీనితో ప్రయానికుల, కార్మికుల దాహర్తి తీరనుంది. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ నంద్యాల బస్ కాంప్లెక్సు లో అర్ఓ వాటర్ ప్లాంటు ఏర్పాటుకు యంప ల్యాండ్స్ నిదుల నుంచి రూ 900000మంజూరు చేయడము జరిగిందన్నారు. ఈ బస్టాండు నుంచి ప్రతి రోజూ సుమారు 22 వేల మందికిపైగా ప్రజలు రాక పోకలు సాగిస్తున్నారని చెప్పారు. ప్రజా శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకుని యంపి బైరెడ్డి శబరి ఎప్పుడూ అబివృద్ధి ప్రతిపాదనలు సమర్పిస్తున్నారని ప్రశంసించారు. అదేవిదముగా అర్టిసి బస్టాండు కాంప్లెక్సు లో పెయిటింగ్ డ్రైనేజి మరమ్మత్తులు టాయిలెట్ల పునరుద్దరణ ,సరైన పార్కింగ్ సదుపాయాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు కలెక్టరు చెప్పారు. కాంప్లెక్సు లోని దుఖాణాదారులు యంఅర్పి ధరకే వస్తువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఒక నెల వ్యవదిలో బస్టాండు రూపరేఖలు మారేలా అబివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇందుకు ప్రజలసహకారము అవసరమని కోరారు. యంపి మాట్లాడుతూ శుద్ది చేసిన మంచినీటితో సుమారు 60శాతము రోగాలను నివారించ వచ్చుని చెప్పారు. కలుషిత నీరే అనేక వ్యాదులకు కారణమని అందువల్ల ప్రజలకు శుద్దిచేసిన నీరు అందించడమే లక్ష్యంగా యంపి నిదులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంటు పరిదిలో అవసరము ఉన్నత్రి గ్రామంలో యంపి నిదులతో మినరల్ వాటరు ప్లాంటు ఏర్పాటు చేసి ఉచితంగా శుద్ది చేసిన నీరు అందించేందుకు కృష్టి చేస్తున్నామని చెప్పారు. అర్టిసి బస్టాండులో ప్రయానికులు ఎక్కువ ధరచెల్లించి వాటర్ బాటళ్లు కొనుగోలు చేయాల్సి వస్తున్న పరిస్థితిని గమనించి ప్రయాణికులు మరియు అర్టిసి కార్మికుల అభ్యర్థన మేరకు రూ 9లక్షల యంపి నిదులతో నూతన మినరల్ వాటరు ప్లాంటు నిర్మించి ఉచితంగా నీరు అందించడము ఎంతో అనందముగా ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో అర్టిసి ఉద్యోగులు కార్మికు సంఘాల నాయకులు పారిశుద్య కార్మికులు తమ సమపస్యలపై యంపికి వినతిపత్రాలు అందచేశారు ఈకార్యక్రమంలో కమీషనరు బండిశేషన్న, మార్కెఫెడ్ రాష్ట్ర డైరెక్టంరు తులశిరెడ్డి అర్టిసి అర్యం రజియా సుల్తానా అర్డబ్యుయస్ డిఈఈ శివమోహన్, ట్రాపిక్ సిఐ చాన్ బాష, తదితరులు పాల్గొన్నారు.



# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు



**మహానంది, డిసెంబరు 26, ప్రభాతవార్త:** యూరియా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఎరువుల దుకాణాలను తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాల డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా నిల్వల సమాచారానికి సంబంధించిన ప్లెక్సీ బోర్డులను దుకాణం ముందు ప్రతిరోజు ఉంచాలని డీలర్లను హెచ్చరించారు. స్టాక్ బోర్డులో యూరియా మరియు ఇతర ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు పొందుపరచాలని రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు. ఎరువుల అమ్మకపు వివరాలను ఎప్పటికప్పుడు ఈపాస్ మిషన్‌లో అప్డేట్‌చేయాలని తెలియజేశారు. అనుమతులు వున్న ఎరువులు, పురుగుమందులను మాత్రమే అమ్మాలని అదేశించారు.

# క్రీడలు ఐక్యతను చాటుతాయి

**–వేల్పుల ఆనంద్ ఐఆర్ఎస్ –కబడ్డీ పోటీల్లో తిరుపతి జట్టు ప్రధమస్థానం**



**పాములపాడు, డిసెంబరు26, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పండుగల సందర్భంగా క్రీడలు నిర్వహించడం ద్వారా యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని వేల్పుల ఆనంద్ ఐఆర్ఎస్ అన్నారు. మండలంలోని చెలిమిల్ల గ్రామంలో క్రిస్టమస్ సందర్భంగా సిఎస్ఐ సంఘం ఆద్వర్యంలో రాయలసీమస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వేల్పుల ఆనంద్ హాజరయి ఫైనల్ జట్టు పోటీలు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సాంప్రదాయబద్దంగా పండుగలు వచ్చినప్పుడు బండలాగుడు పోటీలు, కబడ్డీ పోటీలను నిర్వహించడం సాంప్రదాయాలకు చిహ్నాం అన్నారు. క్రీడలు యువతలో ఐక్యత చాటుతాయన్నారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతకు తిరుపతి జట్టుకు రూ.35 వేలు వేల్పుల ఆనంద్ పంపిణి చేశారు. రెండవ బహుమతి బొంతురాళ్ళ జట్టుకు రూ.25 వేలు సిఎస్ఐ సంఘ పెద్దలు, అందజేశారు. మూడవ బహుమతి సాంబవరం జట్టుకు రూ.15 వేలు పుల్లయ్య అందజేశారు. నాల్గవ బహుమతి యల్లాత్తుల జట్టుకు రూ.10 వేలు ప్రాన్సిస్ అందజేశారు. ఐదవ బహుమతి ఎంబాయి జట్టుకు రూ.5 వేలు గణముల బ్రదర్స్ పంపిణి చేశారు. 6వ బహుమతి ఓంకారం జట్టుకు రూ.3 వేలు సిఎస్ఐ సంఘం తరుపున అందజేశారు. క్రీడాకారులకు సర్పంచ్ చంద్రారెడ్డి భోజన సదుపాయాన్ని కల్పించారు. కార్యక్రమంలో అర్గనైజర్ శెట్టి బాలయ్య, బీసీ సంఘం నాయకుడు గట్టు శివశంకర్, లచ్చుల గౌడ్, మాలమహానాడు నాయకులు కలబండి అంకన్న, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# మైపర్‌లో ఘనంగా తెరిసమ్మ 3వ వర్ధంతి వేడుకలు



**కర్నూలు విద్య, డిసెంబరు 26, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం తెరిసా శామ్యూల్ జార్జ్ సొసైటి వ్యవస్థాపకులు చెరుకూరి తెరిసమ్మ మూడవ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తెరసమ్మ మొట్టమొదటగా 1983లో రాయలసీమ జిల్లాలోని రాయలసీమ ఆర్‌సీసీ బిఈడి, తెరిసా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్‌సి స్కూల్, మరియు ఆమె పేరుమీద స్థాపించిన మదర్‌థెరిసా ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఫార్మటికల్ ఎడ్యుకేషన్, ఎస్ఆర్‌సి బిఈడి కళాశాల నందు చదివిన విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధ్యాపకులు పనిచేస్తున్నారు. ఎంతో క్రమశిక్షణతో విద్యను నేర్పి ఎంతో మందికి ఆదర్శప్రాయం అయ్యారు. ఈసందరబ్బంగా వక్తులు ఆమె గురించి కొనియాడారు. ఈసందర్భంగా మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్, థెరిసమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఎస్ఆర్‌సి బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాష్, ఐజయ్య, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని నివాళ్లు అర్పించారు.

# సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**పాములపాడు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జనవరి 4న విశాఖపట్నంలో జరిగే సిఐటీయు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాంనాయక్ కోరారు. పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో మహాసభను విజయవంతం చేయాలని ఆటో జాత నిర్వహించారు. రాం నాయక్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్‌రావు, సిఐటియు నాయకులు రాజు, రంగస్వామిలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను అణచివేసే ధోరణిలో పయనిస్తుందని రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని ప్రతిఒక్కరు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

# రీసర్వేతోనే భూ సమస్యలకు పరిస్కారం




**కొత్తపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే ద్వారా అన్ని భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. ఆమె శుక్రవారం మండల పరిధిలోని ఎర్రమటం గ్రామంలో రీసర్వే డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈంసదర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వేజరుగుతున్న సమయంలో అధికారులకు రైతు సహకరించి రైతులు పొలం వద్ద హద్దులు గ్రామ సర్వేర్లకు, విఆర్వోలకు తగిన పత్రాలు చూపించి భూమి నిర్ణయించుకోవాలన్నారు. భూతగాదాలు లేకుండా పరస్పరం రైతుల సహకారంతో భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రీ సర్వేలో రైతులకు న్యాయం చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాల యల్లయ్య, మండల సర్వేరు రాజశేఖర్, విఆర్వో వేణుగోపాల్, విలేజ్ సర్వేరు వెంకటేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**– కర్నూలు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా నెరణికి మల్లికార్జున**



**హొళగుంద, డిసెంబరు 26, ప్రభాతవార్త;** కూటమి పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కర్నూలు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా ఎన్నికైన హొళగుంద మండలం నెరణికి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బి.మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా టీడీపీ పార్టీ కోసం పనిచేస్తూ, రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ, మచ్చలేని నాయకుడిగా ప్రజల మన్ననలు పొందినందుకు తనను పార్టీ గుర్తించి తనకు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా ఎన్నుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం స్థానిక నాయకులు కూడా ఆయన టీడీపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లికార్జునకు కర్నూలు జిల్లా పార్లమెంట్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు బి.మల్లికార్జునకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సేవలను గుర్తించి కర్నూలు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీగా నియమించిన ఆలూరు టీడీపీ ఇన్‌ఆర్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలకు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ బి.మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు.

# పదవ తరగతిలో వంద శాతం.. ఉత్తీర్ణత సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** వెనుకబడి ఉన్నాయని, ఆ మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ, సమగ్ర శిక్ష ఏపీసీలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని వెనుకబడిన పాఠశాలల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. హిందీ ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ఆన్‌లైన్ తరగతుల ద్వారా హిందీ బోధన నిర్వహిస్తామని తెలిపారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యత శాతం 57 మాత్రమే ఉందని, కొన్ని ప్రాంతాల్లో తల్లిదండ్రులకు విద్యపై సరైన అవగాహన లేకపోవచ్చని పేర్కొన్నారు. అందువల్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేలా కృషి చేసి, పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, డీఈఓ ఎల్.సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ డా.లోకరాజు, కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఎస్‌డీసీ అనురాధ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 28న రజక అకాంక్ష సభను జయప్రదం చేయండి

**జూపాడుబంగ్లా, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాయలసీమలో మొదటి సారిగా నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్ ్న్ నందు ఈ నెల 28న జరిగే ఉమ్మడి జిల్లా రజక ఆకాంక్ష ఐదవ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర రజక సంక్షేమ సంఘం మాజీ నాయకులు బస్తిపాటి మౌలాలి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఇంత వరకు నాలుగు సభలు రాజమండ్రి, విశాఖపట్నం, తిరుపూర్, కోనసీమ జిల్లాలలో జరిగాయని ఆయన తెలిపారు. రజక కార్పోరేషన్ చైర్మన్ అండ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల రజక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభలలో రజకుల సమస్యలను సభకు హాజరు అయ్యే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని, రజక సంఘం నాయకులు అధికంగా హాజరు అవుతున్నారని కావున ఐదవ సభకు రజక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రజకుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన కోరారు.

# టి.ఎన్.ఎస్.ఎఫ్.ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పత్తికొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ జన్మదినం సంధర్బంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్తానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. మండల పరిధిలోని నలకదొడ్డి టిడిపి నాయకుడు బత్తిన రాజశేఖర్, ముని నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు.

# నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**నందికొట్కూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** ఈ నెల 21వ తేదీన కర్నూలులోని సెటిల్ ఇండోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా ఓపెన్ టైక్వాండో చాంపియన్షిప్ నిర్వహించారు. అందులో స్తానిక నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచి వివిధ విభాగాలలో గోల్డ్ మెడెల్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు మాస్టర్. రాంబాబునాయుడు తెలిపారు. క్రీడారంగంలో తమ పాఠశాల విద్యార్థులు మెడల్స్ సాధించంతో ప్రిన్సిపాల్ ఆర్.మాధవి శుక్రవారం ప్రత్యేకంగా అభినంధించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆశ, డీన్ సలీం పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొట్కూరులో అనుమానాస్పద కల్తీ నెయ్యి పట్టివేత



**నందికొట్కూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళలు కల్తీ నెయ్యి అమ్ముతున్నారనే అనుమానంతో బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై మణికంఠ వారిని అదుపులోకి తీసుకొని దాదాపు 8 కేజీల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకునట్లు ఆయన తెలిపారు. శుక్రవారం గ్రామంలో కొర్రకోమటి ఆలియాస్ కమలమ్మ, ఎరుకలి కావేటి సుంకమ్మ కల్తీ నెయ్యి అమ్ముతున్న సమాచారం రావడంతో రూరల్ సి.ఐ.టి.సుబ్రమణ్యం, నంద్యాల ఫుడ్ సేఫ్టీ అధికారి ఓ.వెంకటరాముడు సంయుక్తంగా దాడులు చేసి వారి నుండి కల్తీ నెయ్యి తీసుకొని నరీక్షల నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబోరేటరీ నాచారం హైదరాబాద్‌కు పంపడమైందని ఎస్సై తెలిపారు.

# చుక్కల భూమి పరిష్కారం కోసం 45 అర్జీలు



**పత్తికొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రాల, దేవనబండలో చుక ్కల భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక క్యాంప్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పత్తికొండ తహాసిల్దార్ హుస్సేన బాష శుక్రవారం క్యాంప్ నిర్వహించగా 45 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారించే దిశలో ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్.ఐ.శ్రీనువాసులు, విఆర్వోలు పాల్గొన్నారు.


# గుండె పోటుతో వ్యక్తి మృతి



**రుద్రవరం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్తులూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన బుచ్చర్ల నడిపి ఓబులేసు (49) అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల వివరాల మేరకు నడిపి ఓబులేసు గురువారం రాత్రి గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక ఓబులేసు మృతిచెందాడన్నారు. మృతునికి భార్య ఓబుల సుబ్బమ్మ, ముగ్గురు కుమారులున్నారన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**– అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివి**
**– ఆలూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తెర్నెకల్ యంకప్ప**




**హొళగుంద, డిసెంబరు 26, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప, టీడీపీ సీనియర్ నాయకులు గోవింద్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కన్వీనర్ జనసేన అశోక్, వరాల వీరేష్ అధ్యక్షతన జనసేన పార్టీ కార్యకర్తలు, టీడీపీ పార్టీ కార్యకర్తలు బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు క్యాటరింగ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిపై ప్రత్యేక దృష్టి సాధించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెర్నెకల్ వెంకప్ప దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన తెర్నెకల్ వెంకప్ప జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దాదాపుగా 1900 మంది విద్యార్థులు ఉన్నచోట 70 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, కేవలం 38 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు తెలిపి ఉపాధ్యాయులను పాంతాలకు నియమించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలలో తాగునీరు, ఆర్వో ప్లాంట్ తదితర సమస్యలపై త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా ఛణాపురం–హొళగుంద రోడ్డు పనులు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో చర్చించి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చూస్తానన్నారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని తెలిపారు. వాల్మీకి సర్కిల్ నుంచి కోగిలతోట రోడ్డు క్రాస్ వరకు 9 ఇంచుల దాదాపుగా ఒక కి.మీ. మేర సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ విషాయన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మండలకేంద్రంలో ఒక ట్యాంకుతో నీటి సరఫరా అవుతుందని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మరొక నూతనంగా ట్యాంకు నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. హొళగుంద మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ మండల మైనార్టీ మండలాధ్యక్షులు ముల్లా మోయిన్, టీడీపీ మండల కో కన్వీనర్ కె.జాకీర్‌శాలి, జిలాన్, తోకా వెంకటేష్, ఎహసేన్‌పీరా, రామంజి, టీడీపీ మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, మంగయ్య, సాయిబేష్, లతీఫ్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శతాబ్దివార్షికోత్సవ వేడుకలు




**నందికొట్కూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:** స్వాతంత్ర సముపార్జన, ఆంధ్ర రాష్ట్ర సాధనలో సిపిఐ ముఖ్య భూమిక పోషించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి తెలిపారు. శుక్రవారం సిపిఐ శతాబ్ది వార్షికోత్సవం పురస్కారించుకొని పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు అధ్యక్షతన స్తానిక పటేల్ సెంటర్‌లో జెండావిష్కరణ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతు సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూరులో ఆవిర్భవించిందని, నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని వారు తెలిపారు. ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు, జగదీష్, షేక్షావలి, వీరస్వామి, మాబాష, రవికుమార్, మున్న, పోచయ్య, రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు దానమ్మ పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం..!




**హాలహర్వి, డిసెంబరు 26, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని కామినహాల్ దళిత నాయకులు దస్తగిరి, మాణిక్యప్ప, మహాలింగం అన్నారు. ఆదోని జిల్లా సాధనకు వారు మద్దతు ప్రకటించారు. శుక్రవారం వారు దీక్షా శిబిరంలో మాట్లాడారు. ఆదోని జిల్లాతో బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆదోని జిల్లా సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి గానూ తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. ఆదోని జిల్లా అయితే ఆలూరు, మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే రాష్ట్ర సంక్షేమ పథకాలు సకాలంలో నిరుపేదలకు అందుతాయన్నారు. ఆదోనిని జిల్లాగా ప్రకించేంతవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు

# వెల్దుర్తిలో ఉచిత రక్తదాన శిబిరం



**వెల్దుర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి రామాలయం ఆవరణలో శ్రీ గిరి గోవర్ధన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిభిరంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు దాదాపు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం ట్రస్ట్ అధ్యక్షులు మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. రక్తదానంలో పాల్గొన్న వారికి పండ్లు, పళ్లరసాలు అందించారు. సేకరించిన రక్తాన్ని కర్నూలు మెడిపల్స్ బ్లడ్‌సెంటర్ నిర్వాహకులు తీసుకెళ్లారు. బిజెపి మండల అధ్యక్షురాలు శాంతి, తెదేపా నాయకులు అమర్ నాథ్‌గౌడ్, మాజీ జడ్పీటిసి ఐజయ్య, జనసేన జిల్లానాయకులు నాయకల్లుబాబ్జి, నాయకులు సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, జయన్నఆచారి, ఆనంద్, పూలరాముడు, బోయపాటిశీను, గిడ్డయ్య, హరి, సురేష్, రాజేష్, రాజునాయక్, వడ్డెమహేష్, రంగస్వామి, మనోహార్, రఘు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :** పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావుఈ శత జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ఎన్ రామాంజనేయులు అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా దంభోళంశ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ చేసిన త్యాగాల స్ఫూర్తిని అందుకొని దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి ని గద్దదించేందుకు సమయత్వం కావాలని అలాగే పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేదకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయంగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అధిక ధరలు కట్టడి చేయాలని కర్నూలు నగరంలో డ్రైనేజ్ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉందని కొన్నిచోట్ల కాలువలు సరిగలేక కొన్నిచోట్ల కాలువలు ఉరువేలేక కొన్నిచోట్ల కల్వర్టు లేక కొన్ని కాలనీలలో రోడ్లు సరిగా లేక ఎన్నో ఎన్నో ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు ఇంటి పన్నులుసకాలంలో చెల్లిస్తున్నారు పన్నుల వసూల్ లో ఉన్న విధానం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు చూపించడం లేదు అని అలాగే పెన్షన్లు ఇవ్వామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానివారి గురించి ఆలోచించాలని అలాగే అతి చిన్న లోపాలతో పెన్షన్లు రేషన్ కార్డులు రావడంలేదని వికలాంగుల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు అర్హత ఉన్న రానివారికి వచ్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము మరియు అధికారులు చూడాలని అన్నారు సిపిఐ ప్రజా సమస్యల నెరవేరే విధంగా పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మహిళా నాయకురాలు కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యురాలు టి శ్రావణ్ రెడ్డి సమితి సభ్యులు ధనలక్ష్మి పి రబియ్య దుర్గమ్మ పావని దొడ్డిపాడు భాష సూరి శివ గౌడ్ కాలనీ వాసులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలి..

– హైదరాబాద్‌కు వెళ్లి ఎమ్మెల్యేను పరామర్శించిన హాలహర్వి మండల వైఎస్సార్సీపీ నేతలు



**హాలహర్వి, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి త్వరగా కోలుకోవాలని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యల్లప్ప, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వీరేషప్పలు అన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కాలు నొప్పితో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు శుక్రవారం హాలహర్వి మండలానికి చెందిన నేతలు ఎమ్మెల్యేను హైదరాబాద్‌లో కలిసి పరామర్శించారు. ఆలూరు ఎమ్మెల్యే త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆకస్మికంగా ఎమ్మెల్యేకు కాలు నొప్పి రావడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ నేతలు వీరభద్రగౌడ్, పరమేష్, ఈరప్ప, భీమ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై అవగాహన కల్పించిన పోలీసులు

– ఆపద సమయాల్లో శక్తి యాప్‌ను వినియోగించుకోండి



**ఆదోనిలీగల్, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
మండలంలోని ఆరేకల్ గ్రామంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు శక్తి టీం సభ్యులు, పీసీలు మల్లప్ప, బాల భాస్కర్‌లు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యాప్ డౌన్‌లోడ్, యాక్సిడెంట్స్, హెల్మెట్ మరియు డయల్ హెల్ప్ లైన్ నంబర్‌లు 112, 181, 930, 1098 నంబర్‌లు, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాలు, ఫోక్సో యాక్ట్, గర్ల్ మిస్సింగ్, మహిళల హెల్ప్ లైన్ నంబర్‌ల గురించి వివరించడం జరిగిందన్నారు. వాటి ఉపయోగాలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఆపద సమయాల్లో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోడుమూరులో ఘనంగా సిపిఐ శత దినోత్సవ వేడుకలు



**కోడుమూరు,డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
భారత కమ్యూనిష్టు పార్టీ శత దినోత్సవ వేడుకలు శుక్రవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమ్యూనిష్టు సోదరులు పట్టణంలో పురవీధుల గుండా ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తరువాత స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో అనుబంధ సంస్థల ప్రతినిధులు ఎర్రజెండాను ఎగుర వేశారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజా సంక్షేమానికి నిత్యం జనమద్య పోరాటాలు చేయడమే సిపిఐ పార్టీ ముఖ్య ఉద్ధేశమని సినియర్ పార్టీ నాయకులు ధూళ్ల భాస్కర్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం భారత కమ్యూనిష్టు పార్టీ సాగించిన పోరాట త్యాగాలను గురించి నెమరేసుకున్నారు. సిపిఐ పార్టీ నాయకులు బి.రాజు, శేషుకుమార్, ఎం.చిన్న రాముడు, మాధవస్వామి, శ్రీరాములు గౌడ్,నాగరాజు, రంగస్వామి, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు మాకు తెలియజేయండి

– మండల విద్యుత్ శాఖ ఏఈ గోవింద్



**మంత్రాలయం, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను మాకు తెలియజేయాలని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని మండల విద్యుత్ శాఖ ఏఈ గోవింద్ అన్నారు. శుక్రవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సౌలహళ్లి, మాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో ఓల్టేజ్ సమస్యలు, కరెంట్ బిల్లుల సమస్యలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, విద్యుత్ వైర్‌ల సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తమకు తెలియజేయాలన్నారు. మీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ నరసప్ప, లైన్‌మెన్‌లు భీమయ్య, కరెన్న, శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌కు తాయత్తులు కట్టిన గుర్తులేని వ్యక్తులు

: ఆందోళన చెందుతున్న అంగన్వాడి సిబ్బంది..



**పెద్దకడబూరు, డిసెంబర్ 26, ప్రభుత్వవార్త :** మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు పూజలు చేసి డోర్ కు మంత్రించిన తాయత్తులు కట్టి వెళ్లడంతో శుక్రవారం సెంటర్ కు వెళ్లిన అంగన్వాడి సిబ్బంది భయాందోళనకు గురయ్యామని వారు విలేకరులు తెలిపారు చిన్నపిల్లలు బాలింతలు గర్భవతులు పౌష్టికాహారం కోసము అంగన్వాడి సెంటర్ కు వస్తారని ఇలాంటి చోట పూజలు చేసి మంత్రించిన తాయత్తులు నిమ్మకాయలు వేసి వెళ్లారని తెలిపారు మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

– తహసీల్దార్ లక్ష్మీనారాయణ



**హాలహర్వి, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మాచనూరు, హాలహర్వి, అర్ధగేరి, మెదేహాల్ గ్రామాల రైతులకు రెవెన్యూ సదస్సులు నిర్వ హించారు. భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ చుక్కల భూములు నిషేధిత భూములను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. అంతేగాకుండా పట్టా భూములు ప్రభుత్వ భూములుగా ఆన్‌లైన్‌లో నమోదు అయ్యి ఉంటే వాటిని మార్పులు చేసి పట్టా భూములుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, లింగప్ప, కాశీం, నాగరాజు, తిప్పన్న పాల్గొన్నారు.

# ప్రతి యువత క్రీడల్లో రాణించాలి

– ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజనాయక్



**గడివేముల, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
ప్రతి యువత క్రీడల్లో రాణించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజనాయక్ పేర్కొన్నారు. కబడ్డీ పోటీల జట్లను జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, బేతంచెర్ల కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలోని గని గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి యువత విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకెళ్లాలని యువకులకు సూచించారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదు, క్రీడను క్రీడా స్ఫూర్తితోనే ప్రోత్సహించి ఆడాలన్నారు. అలాగే గని గ్రామంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో ఇలాంటి చక్కటి ఆటల పోటీలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ముఖ్య అతిథులను గౌరవించి గని గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి రవినాయక్, జీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు స్వామినాయక్, యువజన నాయకుడు సురేష్‌నాయక్, ఎమ్మార్పీఎస్ పెద్దరాజు, గని గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్టీఓ అధికారుల దాడులు..

– మూడు వాహనాలు సీజ్ – రూ.2 లక్షలు జరిమానా

**మంత్రాలయం, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
మండలంలోని మాధవరం గ్రామంలో శనివారం ఆర్టీఓ అధికారులు దాడులు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆవేశ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఇందులో మూడు వాహనాలను సీజ్ చేశారు. మంత్రాలయంకు చెందిన గ్లోబల్ స్కూల్ బస్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన స్కూల్ బస్, ఒక బొలెరో వాహనాన్ని సీజ్ చేశారు. కర్ణాటక స్కూల్ బస్‌ను కమర్షియల్‌గా వాడినందుకు రూ.1.80 లక్షలు జరిమానా విధించగా, గ్లోబల్ స్కూల్ బస్‌కు రూ.11 వేలు, అలాగే బొలెరో వాహనానికి రూ.16 వేలు మొత్తం మూడు వాహనాలకు సంబంధించి సుమారు రూ.2 లక్షలు దాకా జరిమానా విధించినట్లు తెలిపారు. ఎవరైనా వాహనాల నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పాముకాటుకు గురై చిన్నారి మృతి

– నాగలాపురంలో ఘటన...



**ఆదోనిటౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
ఆదోని మండలంలోని నాగలాపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ముచ్చిగిరి రాజగోపాల్, మీనాక్షి దంపతుల కుమార్తె సింధూర (14 నెలల వయస్సు) నివాసంలో పాముకాటుకు గురైంది. గమనించిన తల్లి అప్రమత్తమై వెంటనే ఆదోని ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి మృతిచెందిందని తెలిపారు. 14 నెలల వయస్సు గల సింంఊర పాముకాటు గురై మృతిచెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. చిన్నారిని చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

# కృష్ణాపురం గ్రామ రైతులు కొత్త పట్టాదారు పాసుబుక్కులను సద్వినియోగం చేసుకోండి

: ఆత్మకూర్ తాసిల్దార్ రత్న రాధిక.



**ఆత్మకూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రైతన్నలకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జనవరి 3 తేదీన జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాలతో రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని తెలిపారు రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసేందుకు రెవెన్యూ శాఖఅధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రైతుల పొలాలు అదే సర్వే జరిగిన తర్వాత రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గ్రామ రైతులు గ్రామసభకు హాజరై పాత పత్రాలను అధికారులకు తిరిగి ఇచ్చి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రాజముద్ర తో ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు టైటిల్ లీడ్ పాస్ పుస్తకాలను కృష్ణాపురం గ్రామ రైతులు సద్వినియం చేసుకోవాలని తెలియజేశారు. రైతుల సమస్యలు సర్టిఫికెట్లు భూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కార మార్గం చూపించే విధంగా ముందు ఉంటానని తెలియజేశారు గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యలపై ఆఫీసులకు రావలసిన అవసరం లేదని ఏవైనా గ్రామాలలో సమస్యలు ఉంటే సచివాలయంలోనే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజలకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందస్తుగానే ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక మీడియా సమక్షంలో తెలియజేశారు.

# కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం!

: బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట : టిడిపి మండల అధ్యక్షుడు జి మల్లికార్జున



**పెద్దకడబూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
పార్టీ కోసం కష్టపడిన వారికి ఉన్నత పదవులు దక్కుతాయని ఇది ఒక్క టిడిపి లోనే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షులు జి మల్లికార్జున అన్నారు శుక్రవారం ఇటీవల జిల్లా కమిటీలో పదవులు పొందిన మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ మరియు టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల ఏసేపు లకు వేరువేరుగా వారి నివాసాల దగ్గరకు వెళ్లి శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు యువ నేత నారో లోకేష్ ఇటీవల విడుదల చేసిన జిల్లా కమిటీల్లో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు పెద్దకడబూరు నుండి నరవ శశిరేఖకు జిల్లా అధికార ప్రతినిధిగా టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు కు జిల్లా జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించారన్నారు పెద్దకడబూరు మండలంలో ఇద్దరికీ జిల్లా పదవులు రావడం అభినందనీయం అన్నారు మండలంలో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేదలకి కృషి చేస్తామన్నారు వచ్చే సర్పంచి ఎన్నికల్లో తెలుగు ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మండల కార్యదర్శి రామాంజనేయులు చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

– ప్రజా, రైతు సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐదే



**దేవనకొండ, డిసెంబరు 26, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన దేవనకొండలో శుక్రవారం సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు ఆధ్వర్యంలో సీపీఐ శ్రేణులు సంత మార్కెట్ నుంచి బస్టాండు మీదుగా సీపీఐ కార్యాలయం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐకే దక్కిందన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుంచి నేటి వంకుఉ నిరంతర ప్రజా, రైతు వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాడుతోందన్నారు. సీపీఐ పోరాటాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి ఎన్నో సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. సీపీఐ అలుపెరుగని పోరాటాలు చేసిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బజారి, నరసింములు, కిష్టన్న, వీరాంజి, హరిచంద్ర, దస్తగిరి, నరసింహులు, తిక్కయ్య, నాగరాజు, కందప్ప, రాజశేఖర్, కృష్ణ, శేఖర్, రామంజి, భాస్కర్, హనుమప్ప, నాగన్న, ప్రసాద్, రఫీ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానమునకు 50 వేలు విరాళం



**బనగానపల్లె, డిసెంబర్ 26 , ప్రభాతవార్త ;**
మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి అనంతపురం జిల్లా వాస్తవ్యులు కామనకట్ట సూర్యనారాయణ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,116/ రూ చందాను ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ



**వెల్దుర్తి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన వెల్దుర్తి సిహెచ్‌సిలో శుక్రవారం జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,మండల తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి రోగులకు పాలు,బ్రెడ్లు పంపిణీ చేశారు.స్థానిక తెదేపా కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు పుట్టినరోజు సందర్భంగా వారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు సిహెచ్‌సికి వెళ్లి అక్కడ వైద్యులు సోమశంకర్‌వరప్రసాద్, డాక్టర్.వాణి, డాక్టర్.భారతీదేవి, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు,పార్టీనాయకులు,కార్యకర్తలతో కలిసి వైద్యశాలలో వైద్యచికిత్సలు పొందుతున్న రోగులను పరామర్శించారు.ఎమ్మెల్యే శ్యాంబాబు పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు.వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మీరెడ్డి, తిరుమలేష్‌గౌడ్,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,రామక్రిష్ణఆచారి,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,నర్సాపురం రాజేశ్వరరెడ్డి, రాముడు, రామాంజనేయులు,నాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణకు విరాళం



**మహానంది, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మహానంది దేవస్థానంలో భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్న వితరణ కార్యక్రమానికి రూ.20 వేలు విరాళం వచ్చినట్లు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం కర్నూలుకు చెందిన నాగం లక్ష్మీదేవమ్మ అనే భక్తురాలు శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్ల దర్శనం అనంతరం విరాళాన్ని అందించినట్లు తెలిపారు. వారికి బాండు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# హాస్టల్లో 15 రోజుల్లో.. మైనర్ రిపేర్లు

**: నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు**
**: వసతులు, పరిశుభ్రత, భద్రతపై ప్రత్యేక దృష్టి**



**కర్నూలు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతిగృహాల్లో 15 రోజుల్లోపు అవసరమైన మైనర్ రిపేర్లు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు చెందిన వసతి గృహాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని వసతి గృహాల్లో టాయిలెట్లు, ఫ్యాన్లు, లైటింగ్, డోర్ మెష్‌లు, ఆర్వో ప్లాంట్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సూచించారు. మైనర్ రిపేర్లకు కేటాయించిన నిధులతో పనులు పూర్తి చేయాలని, మేజర్ రిపేర్లకు సీఎస్సార్ నిధులు లేదా పైస్థాయి నుంచి అనుమతులు తీసుకుని చేపడతామని తెలిపారు. వసతి గృహాల పరిసరాల్లో ముళ్ల పొదల తొలగింపు, డ్రైనేజీ పనులు, అవసరమైన చోట వీధి దీపాల ఏర్పాటు చేయాలని డీపీవోకు ఆదేశించారు. టాయిలెట్లకు నీటి కనెక్షన్లు, సెప్టిక్ ట్యాంకులు, సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈకి సూచించారు. మున్సిపల్ పరిధిలోని వసతి గృహాల్లో స్వచ్ఛ భారత్ పథకం కింద టాయిలెట్లు నిర్మించాలని అదనపు కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కోసిగి మండలంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన సందర్భంగా నిర్వహణ లోపాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల నిర్వహణ సరిగా లేకపోతే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్క్రాప్ మెటీరియల్ వెంటనే తొలగించాలని, టాయిలెట్లు, ఫ్లోరింగ్ యాసిడ్‌తో శుభ్రపరచాలని ఆదేశించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్లు క్రమబద్ధంగా నిర్వహించాలని, పిల్లలను బయటికి పంపించి పాలు, పెరుగు తెప్పించరాదని సూచించారు. భవనాలు నివాసయోగ్యం కాకపోతే వెంటనే ఖాళీ చేసి ప్రత్యామ్నాయ భవనాలకు మార్చాలని తెలిపారు. వంటవాళ్లు, సిబ్బంది సరిగా విధులు నిర్వర్తించకపోతే తొలగించాలని ఆదేశించారు. విద్యార్థులకు ట్యూషన్ల కోసం నాణ్యమైన విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండాలని సూచించారు. కొత్త వసతి గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని కూడా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, మైనారిటీ కార్పొరేషన్ అధికారి సబిహా పర్వానా, రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్, డీపీవో భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ మనోహర్, వసతి గృహాల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# భవ నిర్మాణ కార్మికులందరు తప్పనిసరిగా.. రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**: బాలకార్మికుల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధిః** బిల్డింగ్స్ అండ్ అదర్ కన్సస్ట్రక్షన్ వర్కర్స్ యాక్టు ప్రకారం 10 మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతి భవన నిర్మాణ పనిస్థలంలో పనిచేసే కార్మికులందరు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో భవన నిరామ్ణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం-1996, సెస్ నియమాలు 1998పై జిల్లాస్థాయిలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కార్మికశాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు, అసిసె ంట్ కమిషనర్ బషిరున్నిసాబేగం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుంచి నవంబరు వరకు పబ్లిక్ నిర్మాణాల నుంచి 9,21,426మరియు ప్రైవేట్ నిర్మాణాల నుంచి 1,96,77,308/సెస్ వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 20 మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతిష్ఠలంలో కార్మికులందరు ఈపీఎఫ్ఓ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఇది అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాలకార్మికుల చట్టంపై మాట్లా డుతూ హనికరం కానీ కర్మాగారాల్లో 14 సంవత ్సరాల లోపు, ప్రమాదకరమైన కర్మాగారాల్లో 18 సంవత ్సరాలలోపు బాలకార్మికులు పనిచేయకుండా కఠినంగా పర్యవేక్షించాలని అదేశించారు. ఎక్కడైనా బాలకార్మికులు ఉన్నట్లు గుర్తించిన పక్షంలో టోల్ ఫ్రీ నం.1098కి సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకునేలా అవకాశం ఉంటుదని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిటివో లక్ష్మీదేవి, డిప్యూటి చీఫ్ ఇన్‌సె ్పక్టర్ అఫ్ ప్యాక్టరీ నారాయణరెడ్డి, కార్మికశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటాలకు లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ద్వారా.. సీలు వేయించుకోవాలి



**కర్నూలు అర్బన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :** కర్నూలు కూరగాయల మార్కెట్ యార్డులో తెల్లవారుజామున మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి , సూపర్వైజర్ కేశవరెడ్డి మరియు సిబ్బంది తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యార్డులో జరుగుతున్న కాటాలను పరిశీలించి, వ్యాపారులు తప్పనిసరిగా తమ కాటాలకు లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ద్వారా సీలు వేయించుకోవాలని కార్యదర్శి ఆదేశించారు. అలాగే కూరగాయల వ్యాపారులు కూరగాయల వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్తకుండీలలోనే వేయాలని వ్యాపారస్తులకు సూచించారు. మార్కెట్ యార్డు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యాపారిపై ఉందని తెలిపారు. అంతేకాకుండా అంగడి యజమానులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని హెచ్చరించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నట్లు గుర్తించినట్లయితే, సంబంధిత వ్యాపారులపై రూ.1000 నుండి రూ.5000 వరకు జరిమానా విధించబడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ తనిఖీలతో మార్కెట్ యార్డులో క్రమశిక్షణ, పారదర్శకత, పరిశుభ్రత మరింత మెరుగుపడుతాయని అధికారులు తెలిపారు.

# విచక్షణ రహితంగా దాడి చేయడం ఎస్సై కు తగదు..!

**: బాధితుడు బోయ బసవరాజ్**



**పెద్దకడబూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళితే తనపై పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి విచక్షణ రహితంగా దాడి చేసి గాయ పరిచాడని హనుమపురం గ్రామానికి చెందిన బోయ బసవరాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు తన ఎకరా పొలంలో దాదాపుగా 3, లక్షల పెట్టుబడితో మిరప పంట సాగు చేశానని మా గ్రామానికి చెందిన బోయ చిన్నగుంటన్న పొంగ పెద్దయ్య ఇద్దరు వ్యక్తులు తన మిరప పంటలోకి దౌర్జన్యంగా వంకనీరు వదిలారని ఈ విషయమై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడానికి వెళితే తనపై ఎస్సై దాడి చేసి గాయాలు చేయడం ఎంతవరకు న్యాయమని తాను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అని వాపోయారు ఈ విషయమై ఉన్నత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సై వివరణ హనుమపురం గ్రామానికి చెందిన బోయ బసవరాజు పై దాడి చేసిన సంఘటనపై ఎస్సై నిరంజన్ రెడ్డిని ప్రభాత వార్త వివరణ కోరగా నేను ఎవరి పై ఎటువంటి దాడి చేయలేదని తనపై ఆరోపించిన వ్యక్తి పక్కన వారి పొలంలో పైపులు పగలగొట్టి దౌర్జన్యం చేశాడని ఈ విషయమై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరణ ఇచ్చారు

# ఎంపీపీ భర్త భూ కబ్జా చేశాడని తహసీల్దార్‌కు ఫిర్యాదు

**మద్దికెర, డిసెంబరు 26, ప్రభాతవార్త;** మండలంలోని బురుజుల గ్రామంలో 11/9 తన పట్టా ఇచ్చి అసైన్‌మెంట్ రికార్డులో తన పేరు నమోదు చేయాలని అదే గ్రామానికి చెందిన పులికొండ తహసీల్దార్ గుండాల నాయక్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... బారికి రామాంజినేయులు తండ్రి బారికి రామయ్య అనే వ్యక్తి గ్రామ సర్వేనంబర్ 11/9లో విస్తీర్ణం 1.94 ఎకరాల భూమిని ప్రభుత్వం అసైన్‌మెంట్ భూమి మంజూరు చేసిందన్నారు. రామాంజినేయులకు ఆరోగ్యం బాగా లేనందున నాతో కొంత డబ్బులు తీసుకున్నాడన్నారు. తాను సదరు భూమి సాగు చేసుకుంటూ పంటలు పండించుకుంటూ జీవిస్తున్నాను. పాసు పుస్తకాలు మంజూరు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు అర్జీలు పెట్టుకోవడం జరిగిందన్నారు. వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో తాను హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ మా గ్రామానికి చెందిన బీసీ కురువ కులానికి చెందిన అప్పటి వైసీపీ ఎంపీటీసీ నగరి జయలక్ష్మి, భర్త శంకరయ్య అధికార బలంతో చట్టవిరుద్ధంగా నాకు తెలియకుండా 2023 సంవత్సరంలో రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అక్రమాలకు పాల్పడ్డాడన్నారు. భార్య నగరి జయలక్ష్మి, భర్త శంకరయ్య పేరు మీద రికార్డులు పట్టా మార్పించుకున్నాడన్నారు. వెంటనే విచారించి తనకు న్యాయం చేయాలని బాధితుడు తహసీల్దార్‌ను కోరారు.



# తహసీల్దార్ కార్యాలయ పాత భవన మరమ్మత్తులకు.. మంత్రి ఆదేశం


**బనగానపల్లె డిసెంబర్ 26 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణంలో శిధిలావస్థలో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి మారమ్మత్తులు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారుశుక్రవారం ఆయన బనగానపల్లె పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం పునరుద్ధరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి.. అధికారులకు పలు సలహాలు, సూచనలు చెశారు అదే సమయంలో ఈ పురాతన భవనాలు దెబ్బ తినకుండా మరమ్మత్తుల పనులు జరిగేలా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశం అనంతరం బనగానపల్లెలో రేషన్ సరుకుల గోడౌన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ సంద ర్భంగా పిడిఎస్ పథకం కింద లబ్ధిదారులు అందజే



స్తున్న సరుకుల నాణ్యత ప్రమాణాలను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి రేషన్ గోడౌన్ లో నిల్వ ఉంచిన సరుకుల రికార్డులను స్వయంగా పరిశీలించి.. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆర్థిక సంస్కరణల రూప శిల్పి.. మన్మోహన్ సింగ్

**కర్నూలు డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆర్థిక సంస్కరణల రూప శిల్పి మన్మోహన్ సింగ్ గారని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిలానీ భాష గారు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన్మోహన్ సింగ్ గారని రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని, మన్మోహన్ సింగ్ గారి సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు యం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారి హయాంలో ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్ గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో మన్మోహన్ సింగ్ గారి సంస్కరణలు



కీలకమనీ, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారికే దక్కుతుందని, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించిందని, సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలవాలని కోరుచున్నానని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, షేక్ మాలిక్ భాష, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, జోసెఫ్ నోయల్, ఆసిఫ్ అలీ ఖాన్, రవికుమార్, కేశవరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# గర్భిణికి పునర్జన్మ ప్రసాదించిన.. అమీలియో హాస్పిటల్ వైద్యులు

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని అమీలియో హాస్పిటల్ వైద్యులు తమ వైద్య నైపుణ్యంతో ఒక గర్భిణికి, ఆమె కవల పిల్లలకు పునర్జన్మ ప్రసాదించారు. గద్వాల జిల్లా గట్టు మండలం కె.టి. దొడ్డి గ్రామానికి చెందిన 19 ఏళ్ల శివలీల అనే గర్భిణికి తొమ్మిదో నెలలో అకస్మాత్తుగా 27 సార్లు ఫిట్స్ (మూర్ఛ) రావడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. పలు ఆసుపత్రులు ఆమెను చేర్చుకోవడానికి నిరాకరించడంతో, కుటుంబ సభ్యులు వెంటిలేటర్ సహాయంతో అమీలియో హాస్పిటల్ కు తీసుకువచ్చారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే స్పందించి పరీక్షలు నిర్వహించింది. వరుసగా ఫిట్స్ రావడం వల్ల తల్లికి, గర్భంలోని ఇద్దరు శిశువులకు మెదడుకు



అందవలసిన ఆక్సిజన్ అందక ప్రాణాపాయ స్థితి ఏర్పడిందని గుర్తించారు. అత్యంత సంక్లిష్టమైన ఈ కేసులో నిపుణులైన వైద్యులు ఆధునిక సదుపాయాల సహాయంతో వెంటిలేటర్ మీదనే సిజేరియన్ నిర్వహించారు. పుట్టిన ఇద్దరు పిల్లలకు కూడా ఆక్సిజన్ అందకపోవడంతో వారికి కూడా వెంటిలేటర్ చికిత్స అందించారు. ప్రస్తుతం తల్లి, ఇద్దరు బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు డాక్టర్ శృతి, పీడియాట్రీషియన్ డాక్టర్ విజయవాణి, అనెస్థీషియా డాక్టర్ విజేత, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి వెల్లడించారు. ఆసుపత్రి అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ చాపే ఈ చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తమ ఆసుపత్రిలో 24 గంటల పాటు నిపుణులైన వైద్యులు, అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి హై రిస్క్ కేసులను విజయవంతం చేయడంలో అమీలియో హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ వారిని కాపాడినందుకు గర్భిణి కుటుంబ సభ్యులు వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హుసేనాపురం గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా నిరంతరం పరివేక్షణ

**: జన బాట కార్యక్రమం**

**బనగానపల్లె డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండలంలోని హుసేనాపురం గ్రామంలో ఏపీయస్ పి డీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ప్రవేశపెట్టిన కరెంటుల్ల జన బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతినుంచి సి జనరల్ మేనేజర్ ఆదిశేషయ్య హుసేనాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉన్నారా కరెంటు లో వోల్టేసి ఏమైనా వస్తుందా హెల్పర్ లు అందుబాటులో ఉన్నారా విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకుని నిరంతర విద్యుత్ సరఫరా నిరంతర పర్యవేక్షణ వాటి మీద అధికారులకు సూచనలు మరియు ఆదేశాలు ఇవ్వడం జరిగింది



అలాగే ప్రభుత్వం అందిస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం గురించి విద్యుత్తు ఆదా మరియు ఇతర ఉపయోగాల గురించి సీజీఎం ఆదిశేషయ్య తెలియజేశారు ఆయన వెంట డోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి కమలాకర్ రావు బనగానపల్లె డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ మదిలేటి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గజప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజలకు కార్యకర్తలకు సేవకుడుని కలిసికట్టుగా పని చేద్దాం

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరు,డిసెంబరు 26,ప్రభాతవార్త:** నేను ప్రజలకు, కార్యకర్తలకు సేవకుడునని మనం కలిసికట్టుగా పని చేద్దాం ఏమైన సమస్యలు పరిష్కారించుకుందామని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేద్దామని, కష్టపడి పనిచేసిన నాయకులకు గాని కార్యకర్తలకు గాని పార్టీ గుర్తింపు నిస్తుందని, నేడు పార్టీలో చాల



మార్పులు వస్తూన్నాయని, రాష్ట్ర నాయకత్వం యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇస్తూన్నారని, కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అనే మాటకుమ కట్టుబడి నియోజకవర్గం పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తు సమస్యలు తెలుసుకుంటున్నామని నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారిస్తున్నామన్నారు. పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా నిత్యం కార్యకర్తలతో కలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ ముర్తుజావలి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, నాయకులు జాకీర్ హుస్సేన్, వేణుగోపాల్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లాను తక్షణమే ప్రకటించాలి

**: ఆదోని జిల్లా సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్**




**పత్తికొండ రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ఆదోని జిల్లాను తక్షణమే ప్రకటించి ఆదోని,పత్తికొండ,ఆలూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వైయస్సార్సీపి నాయకులు రామ చంద్రా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆదోని జిల్లాను ప్రకటిస్తామని చెప్పి ప్రస్తుతం ప్రభుత్వం నానుడి ధోరణిని అవలంబిస్తుందన్నారు. ఆదోని, ఆలూరు పత్తికొండ ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో అభివృద్ధి జరగక పోవడం వల్ల, పరిసర ప్రాంతాల్లోనీ ప్రజలు ఉపాధి లేక అధిక సంఖ్యలో వలస బాట పడుతున్నారన్నారు. ఆదోని జిల్లా ప్రకటిస్తే అభివృద్ధి జరిగి సంఖ్యలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మా ప్రాంత వాసులకి వస్తాయని ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి నాయకులునాయకులు కోదండరాం, దస్తగిరి, నాయుడు, లోక్సత్తా జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనందాచారి, నాగరాజు లోక్సత్త నాయకులు జయరాముడు,టైలర్ నబి, మోహన్ రెడ్డి,బలరాం,గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# మద్దికెర బాలికకు రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు

**- కూరగాయల వ్యాపారం చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ప్రోత్సహించిన నాన్నమ్మ**



**మద్దికెర, డిసెంబరు 26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన ఉప్పర ఈరప్ప, లలిత దంపతుల కుమార్తె శివాని శుక్రవారంనాడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రధానమంత్రి జాతీయ బాల పురస్కారం అందుకుంది. జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో గత నాలుగేళ్లుగా కనబరుస్తున్న ప్రతిభను గుర్తించి ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. నాన్నమ్మ కూరగాయల వ్యాపారం చేస్తూ కొడుకు బిడ్డని బాగా చదివించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చూడాలని ఆశించింది. గత కొన్ని రోజులుగా తల్లి అనారోగ్యంతో మృతి చెందినప్పటికీ శివాని పట్టు వదలకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లడంతో ఉప్పర రంగయ్య, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన స్టేట్ జాయింట్ డైరెక్టర్ దేవసహాయం



**పాములపాడు, డిసెంబరు 26, ప్రభాతవార్తః** పాములపాడు ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని లిప్రస్సీ స్టేట్ జాయింట్ డైరెక్టర్ దేవసహాయం శుక్రవారం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేశారు. ఇటీవల నిర్వహించిన లిప్రస్సీ సర్వేగురించి హెల్త్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాధితోఉన్నవారికి ఎలాంటి సేవలు అందిస్తున్నారని వైద్యసిబ్బందిని ప్రశ్నించారు. ఏవరికైనా అపరేషన్లు అవసరమా అని అలాంటివారిని గుర్తించారా అని అడిగి తెలుసుకున్నారు. కుష్టువ్యాధి గ్రస్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏమాత్రం కుష్టువ్యాధి లక్షణాలు కనిపించినా ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యం చేయించుకోవాలన్నారు. కేవలం మచ్చలద్వారానే కాక కాళ్లు చేతుల తిమ్మిర్లు, అలసట అనిపించడం, కాళ్లు చేతుల బలహీనం కావడం నరాల వాపు రావడం, వంటి లక్షణాలు కూడ కుష్టువ్యాధిగా అనుమానించవచ్చు అని అలాంటి వారు వెంటనే చికిత్స చేయించుకోవాలన్నారు. ఈయన వెంట జిల్లా కుష్టువ్యాధి అధికారి శారదా, డా.నాగలక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఆదోనిని జిల్లాగా సాధించుకుందాం

**- ఆదోనిలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన జేఏసీ నాయకులు**



**ఆదోనిలీగల్, డిసెంబరు 26, ప్రభాతవార్త;** ఆదోనిని జిల్లాగా సాధించుకునేంతవరకు పోరాటాలు ఆపబోమని ఆదోని జిల్లా సాదన జేఏసీ నాయకులు సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, బాలరాజు, ఎల్లప్ప, శేఖర్, ఖాజా, కృష్ణ, ఆఫ్రిది, చేనేత నాగరాజ్, నరసన్న, హనీఫ్, ఇమ్రాన్, రామంజి పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం ఆదోని పట్టణంలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ఆదోనిని జిల్లాగా చేయడం మరిచిందన్నారు. ఆదోని ప్రాంతం అన్నివిధాలా వెనుకబడిందని, జిల్లా అయితే అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, పాల్గొన్నారు.